తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
02 అక్టోబర్ 2025
పేజీలు : 10




# జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**



**నంగునూరు, అక్టోబర్ 1( జనం సాక్షి)** విజయ దశమి (దసరా) పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శు భాకాం క్షలు తెలిపారు. ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరా లని.. ప్రజల జీవితంలో దసరాను మించిన పండుగ లేదు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందని ఈ పర్వదినాన్ని ప్రజలందురు సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నప్ప టికీ మంచితనమే చివరికి విజయం సాధిస్తుంది ఇదే దసరా మనకి గుర్తుచేస్తుందన్నారు. చెడు మీద మంచి విజయం సాధించే రోజు విజయ దశమి అని పాలపిట్టను చూస్తే శుభం కలిగినట్టే ప్రజలకు శుభం కలగాలని. అమ్మవారి అశీసులు, ప్రజల దీవెన ఎల్లపుడు ఉండాలని ఈ దసరా పండుగ ప్రజలందరికి మరిన్ని విజయాలు అందించాలని కోరుకున్నారు.







# ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 01 (జనం సాక్షి):** జిల్లాలో జరగబోయే ఎం.పి.టి.సి జడ్.పి.టి.సి గ్రామపంచాయతీ సర్పంచ్, ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించి, సహకరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. బుధవారం కలెక్టరేట్ వి.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి)ని పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు మిగతా9లో






# ఘనంగా ఆయుధ పూజ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1(జనం సాక్షి):** విజయదశమి పండగను పురస్కరించుకుని నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆర్ఐ నరసింహ ఆయుధ పూజ, ఎంటిఓఆర్ ఎస్సై శివశంకర్ వాహన మిగతా9లో



## తల్లి కలను నెరవేర్చిన కుమారుడు సందీప్

**వీపనగండ్ల అక్టోబర్ 01 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మి కుమారుడు సందీప్ గ్రూప్ వన్ ఫలితాలలో ఉద్యోగం సాధించారు. సందీప్ తల్లి కలలు నెరవేర్చడానికి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని కష్టపడి చదువుతూ గ్రూప్ వన్ ఫలితాలలో విజయం సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తహసీల్దార్ వరలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా సందీప్ తన తల్లితో కలిసి గద్వాల్ అడిషనల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు. గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా సందీప్ ఎంపికయ్యారు. కష్టపడి చదువుతే విజయం తలం ఉంచాల్సిందే అన్నదానికి సందీప్ నిదర్శనం అని తల్లి వరలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ తన తల్లిని ఆదర్శంగా తీసుకుని అమ్మ ప్రేరణతో ఈ విజయం సాధించానని అన్నారు.

## బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**కొమురవెల్లి (జనం సాక్షి)**

కొమురవెల్లి గ్రామానికి చెందిన గాడిలా రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి పరామర్శించారు. మృతుడి కుటుంబానికి బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ఏ ఆపద ఉన్న నేనున్నాను అని మాట ఇచ్చారు. గ్రామానికి చెందిన నాయకులు, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికులకు బట్టలు పంపిణీ

**- అందజేసిన మాజీ ఇంచార్జ్ సర్పంచ్ కాళిదాస్**

**తూప్రాన్,అక్టోబర్ 1 (జనం సాక్షి):**

విజయ దశమి పండుగను పురస్కరించుకొని మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామ పంచాయతిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు మాజీ ఇంచార్జి సర్పంచ్ కాళిదాసు దంపతులు బట్టలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కార్మికలకు కాళిదాసు దంపతులు బట్టలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్బంగా పంచాయతి కార్మికులకు తమ వంతు సహాయంగా ప్రతి సంవత్సరం బట్టలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం తమకు స్వంత బిడ్డలాగా పండుగకు బట్టలు పంపిణీ చేయడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



# రూ.15 లక్షల ప్రమాద బీమా పాలసీ చెక్కు అందజేత

**ఉర్కొండ అక్టోబర్ 01 (జనం సాక్షి)**

జివిత బీమా చేయండి దీమాగా ఉండండి పాలసీ చేయడం వల్ల కుటుంబానికి ఆర్థికపరమైన భరోసా ఉంటుందని వనపర్తి డివిజన్ తపాలా శాఖ పర్యవేక్షకులు యం. భూమన్న అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలంలోని రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన తెరపోగు చిన్న వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. పాలసీదారుడు రామ్ రెడ్డి పల్లి బ్రాంచ్ తపాలా కార్యాలయంలో తపాలా శాఖ ఐపిపిబీ ద్వారా 15 లక్షల ప్రమాద బీమా పాలసీ చేశారు. పాలసీ దారుడు మరణించడంతో నామిని ఐనా పాలసీదారుని భార్య తెర పోగు పద్మ కి 15 లక్షల ప్రమాద బీమా చెక్కును యం. భూమన్న తపాల శాఖ పర్యవేక్షకులు వనపర్తి డివిజన్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్. సైదా నాయక్,



తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు తపాల శాఖకు చెందిన సిబ్బంది భవాని గౌడ్, సైదులు, లక్ష్మీదేవి, బి.హంసమ్మ, కృష్ణ, శ్రీనివాస్, ఐపిపిబి తరపున పచ్చలయశస్వి, సీనియర్ మేనేజర్ సంకోజు నిష్ణ, ఎగ్జిక్యూటివ్ ఉమాదేవి, వసుపతమ్మ, భాగ్యమ్మ, బి. వెంకట్ రెడ్డి, భరత్ రెడ్డి, జి యశోద, జి లింగమ్మ, జి లక్ష్మమ్మ తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు చికెన్,మటన్,బెల్టుషాపులు మూసి వెయ్యాలి

**- కార్యదర్శి రవి తేజ**



**ఖిల్లా ఘనపురం, అక్టోబర్, 1 (జనం సాక్షి) :**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నేడు మాంసాపావు దుకాణాలను ముసి వెయ్యాలని స్థానిక గ్రామ కార్యదర్శి రవి తేజ బుధవారం ఓ ప్రకటలో తెలిపారు. విజయ దశమి, గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో ప్రభుత్వం నుండి చికెన్, మటన్ దుకాణాలను బంద్ చెయ్యాలని ఉత్తర్వులు వచ్చాయి అని కావున ప్రజలందరూ సహకరించాలని చికెన్,మటన్ వ్యాపారుస్తులు నేడు స్వచ్చందంగా వారి దుకాణాలను ముసి వెయ్యాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల ను అతిక్రమిస్తే చట్టపరపైన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తేజ తెలిపారు.

## పంట నష్టం వెంటనే అంచనా వెయ్యాలి



**– సిపిఎం జిల్లా కార్యదర్శి కే. నర్సమ్మ**

**చిలప్ చేడ్,01నవంబర్ జనంసాక్షి :** అకాల వర్షాలతో రైతన్నలు ఆగమాగం అయ్యారని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి కే. నర్సమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాడు మండల పార్టీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గత 20 రోజులుగా కురిసిన అకాల వర్షాలతో సింగూరు డ్యామ్ గేట్లు విపడంతో చిలప్ చేడ్ మండలం, మండలంలో అనేక పంటలు మునిగిపోయాయని ఆమె ఆవేదన తెలిపారు. రైతులు పంట చేతికి వస్తే కుటుంబ అవసరాలు తిరుతయని ఆశగా చూస్తుంటే పంట మునిగిపోవడంతో తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు. కానీ ప్రభుత్వం నుండి రైతులకు ధైర్యాని ఇవ్వాల్సి ఒది పోయి, కనీసం రైతులను కన్నెతికూడా చూడకపోవడం దూర్మార్గం అన్నారు. ఇప్పటికే గ్రామాలలో పంట పొలాలను పరిశీలిoచి వ్యవసాయ శాఖ సభలు నిర్వహించి, నష్టం అంచనా వేయాల్సింది కానీ అధికారులు ఎందుకు అంచనా వేయలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామాలలో పంట నష్టం ఎంత అనేది పరిశీలించి పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, ఏరియా కమిటీ సభ్యులు డి. మల్లేశం, నాయకులు శేఖర్, నర్సింలు, పోచయ్య, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు పిఆర్‌టియు అండ

**మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి రూ.లక్ష అందజేత**



**నంగునూరు, అక్టోబర్ 1,(జనం సాక్షి)**

ఉపాధ్యాయులకు పీఆర్టీయూ ఎల్లవేళలా అండగా ఉంటుందని పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు, పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేసిన వంగ మహేందర్ రెడ్డి అన్నారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోహెడ మండలం వర్కోలు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న అన్నాడి లక్ష్మారెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించారు. లక్ష్మారెడ్డి సతీమణికి కుటుంబ సభ్యులకు సమక్షంలో పీఆర్టీయూ సంక్షేమ నిధి నుండి రూ.లక్ష చెక్కును బుధవారం అందించారు. పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, అదరాసు పల్లి శశిధరశర్మలతో కలిసి ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి సేవలు మరువ లేనివని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్, సిద్దిపేట జిల్లాల్లో పీఆర్టీయూ సంఘానికి లక్ష్మారెడ్డి ఎనలేని సేవలు అందించారని చెప్పారు. ప్రతి సభ్యుడిని పీఆర్‌టీయూ సొంత కుటుంబ సభ్యునిగా చూసుకు ంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షుడు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, కోహెడ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అన్నాడి మహేందర్ రెడ్డి, దర్శనాల నారాయణ, బెజ్జంకి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడబోయిన మల్లారెడ్డి, రేకులపల్లి నరసింహారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముత్యాల సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రజనీష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి అక్టోబర్ 1 జనంసాక్షి**



శక్తులపై విజయానికి సంకేతముగా జరుపుకునే దసరా వండుగను స్పూర్తిగా తీసుకొని ప్రజలందరు ఐక్యత, సమగ్రతల కోసం కృషి చేయాలని దసరా పర్వదినం సందర్భంగా జిల్లా పోలీసుశాఖ తరపున జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విజయదశమి దసరా పండుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ... విజయదశమి ప్రజల జీవి తాల్లో తేజస్సు, విజయాన్ని తేవాలని ఆకాంక్షిస్తూ. పండు ఉత్సవాలు నిర్వహించు కునేవారు సంతోషకరమైన వాతావరణంలో, ఆరోగ్యకరంగా అందరూ కలిసిమెలిసి సోదరాభావంతో ఉత్సవం నిర్వహించు కోవాలని కోరారు. పోలీసుశాఖలో ప్రతి అధికారి ప్రజా రక్షణలో అగ్రగా మిగా ఉండి, శాఖ గౌరవాన్ని మరింత పెంచే విధంగా పనిచేయాలని సూచి ంచారు. పండుగలను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా నవరాత్రుల అనంతరం జరిగే దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను కూడా శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు.

# ప్రమాదపు అంచున ప్రయాణం బురదలో దిగబడిన లారీ

**- మరమ్మతులకు నోచుకోని మసిరెడ్డిపల్లి-నాగరాజుపల్లి రోడ్డు**

**చేర్యాల (జనంసాక్షి)**



**అక్టోబర్ 01 :** అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మాసిరెడ్డిపల్లి చేర్యాల మండల కేంద్రానికి చిట్టచివరి గ్రామం.. ఆకునూర్ గ్రామ పంచాయతీ శివారులోని మాసిరెడ్డిపల్లిలో నుండి నాగరాజు పల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు మార్గం అస్తవస్త్యంగా తయారయ్యింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. పూర్తిగా తారు రోడ్డు మొత్తం మట్టి రొడ్డుగా మారి పెద్ద గుంతలు ఏర్పడడంతో ఈ మార్గంలో ఒక లారీ వెళ్తూ రోడ్డు పైనే బురదలో ఇరుక్కుపో యింది. లారీని బయటకు తీయడానికి డ్రైవర్, క్లీనర్ తోపాటు గ్రామస్తులు చేయని ప్రయత్నం లేదు. ముందుగా ట్రాక్టర్లతో లాగినా ఫలితం లేకపోవడంతో జేసీబీ తీసుకువచ్చినా లారి బయటకు రాలేదు. దీనితో మరో జేసిబి తీసుకువచ్చి రెండు జేసిబీలతో ప్రయత్నం చేసిన లారి బయటకు రాకపోవడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులకు చాలా ఇబ్బందిగా మారి మరో గ్రామం నుండి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం ,అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టు వెంకటేష్ మాతృమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 1 జనంసాక్షి**

వనపర్తి మండలం, నాచనహళ్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ వెంకటేష్ మాతృమూర్తి బద్రమ్మ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు పరామర్శించి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి,విద్యుత్తు షాక్‌తో పానగల్ గ్రామానికి చెందిన మధు యాదవ్ మరణించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పార్థీదేహానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరమార్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, రఘునందన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, ధర్మ నాయక్, చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.



# ఊరు బాగుపడాలి అంటే యువత సర్పంచుకు పోటికి సిద్ధంగా ఉండాలి

**- వేముల కే బాబు**

**మానవపాడు, అక్టోబర్ 1 (జనం సాక్షి)**



అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం,వేముల గ్రామానికి చెందిన కాశపోగు బాబు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత పద్ధతుల కంటే కొత్త ఆలోచన కొత్తగా ఉంటుందని ఆధునిక ఆలోచనలతో ముందుకు వెళ్తారని ఆయన సూచించారు. టెక్నాలజీ వాడకం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రభుత్వ పథకాలు, గ్రామ అభివృద్ధి పనులు, ఆన్లైన్లో తెలుసుకొని గ్రామ ప్రజలకు సమాచారం తెలియజేయడంలో యువత ముందు ఉంటారని అన్నారు. చదువుకున్న విద్యార్థులు ప్రతి పదవికి పోటీ చేస్తేనే రాబోయే రోజుల్లో గ్రామాలను అభివృద్ధి చేసుకోగలుగుతారని..ప్రశ్నిస్తేనే అభివృద్ధికి ముందడుగు అని ఆయన అన్నారు. విద్య ఉద్యోగులపై దృష్టి పెడతారని, యువత, విద్యార్థుల భవిష్యత్తు కోసం స్కాలర్షిప్ లు, కోచింగ్ సెంటర్లు, లైబ్రరీ ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది అన్నారు. పారదర్శకత, నూతన పద్ధతులు, గ్రామ ఖర్చులు అభివృద్ధి పనులను ప్రజలకు సులభంగా తెలియజే స్తారన్నారు. ఆరోగ్యం, శుభ్రత, పంచాయతీ పరిధిలో శుభ్రత, శుద్ధి నీరు, వైద్య శిబిరాలు నిర్వహణలో ఆసక్తి చూపడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఆకర్షించడానికి క్రీడా మైదానాలు సాంస్కృతిక వేడుకలు నిర్వహించగలర న్నారు. ప్రజలతో సన్నిహితంగా ఉంటారని, యువత సర్పంచు ఎక్కువగా అందరికీ అందుబాటులో ఉంటారన్నారు. ప్రవాసులు ప్రభుత్వ సహాయం తీసుకురావడం, గ్రామానికి అవసరమైన నిధులు, స్కీములు తెచ్చేందుకు చురుకుగా పని చేస్తారని చూసించారు. మొత్తంగా యువ సర్పంచ్ అంటే కొత్త ఆలోచన,ఉత్సాహం,ఆధునిక దృష్టి,పారదర్శక పాలన అని చెప్పవచ్చని గ్రామ యువత ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, యువత, అవకాశం కల్పిస్తే నేను కూడా సర్పంచి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని గ్రామానికి చెందిన కే బాబు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

**- చక్రధర్ గౌడ్ ఉదారత**

**నంగునూరు, అక్టోబర్ 1 (జనం సాక్షి) :** దుర్గాభవాని మాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ చీరలను అందించారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామానికి అందించిన సేవలకు చిరు కానుకగా ఈ చీరలను చక్రధర్ గౌడ్ పంపిణీ చేశారని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ప్రతినిధి గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్ చెప్పారు. ఈ చీరలను బుధవారం శివప్రసాద్ గౌడ్ అమ్మవారి మండపం వద్ద పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంకణ ధారణ భక్తులు పాల్గొన్నారు.





# జాతీయ క్రీడాకారుడికి ఘన సన్మానం

**శ్రీరంగాపూర్ అక్టోబర్ 1 (జనం సాక్షి)**

శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో కోకో క్రీడలో జాతీయ స్థాయిలో ప్రతిభకనబరిచి అంతర్జాతీయ పోటీలకు సిద్ధమవుతున్న బొబ్బిలి నాగన్న, లక్ష్మిల కుమారుడు కురుమూర్తి యాదవ్ (బన్నీ)ని శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సతీష్ యాదవ్, కన్వీనర్ వసంతపురం రాజు, ఉపాధ్యక్షులు రామచంద్రి శాలువాతో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కోకో క్రీడలు జాతీయస్థాయిలో రాణించడం శ్రీరంగాపు రానికి గర్వ కారణమన్నారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమని, ప్రతి ఒక్కరూ చదువు, క్రీడలపై దృష్టి సారించాలన్నారు. కురుమూర్తి యాదవ్‌ను యువత ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో క్రీడల్లో, చదువుల్లో రాణించి యాదవ సంఘానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం సలహాదారులు బోడ బాలస్వామి, కార్యవర్గ సభ్యులు బుడత శేఖర్, సభ్యులు చింతల వెంకటయ్య, కర్రెన్న, పిట్టల బిచ్చన్న, గణపతి, బండలయ్య ముంత శ్రీను, పర్శరాములు, శివ, రామ్ లక్ష్మణ్, నాగరాజు, మహిళలు పాల్గొన్నారు.

# చిన్నారులకు నిత్యవసర సరుకులు అందజేత



**మల్దకల్ అక్టోబర్ 1(జనంసాక్షి)**

మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో నెల క్రితం రాముడు, సంధ్య దంపతులు తాటికుంట రిజర్వాయర్‌లో చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడిన విషయం అందరికీ తెలిసిందే. నిస్సహాయ స్థితిలో ఉన్న వారి పిల్లలు లక్కీ,చైతన్యలకు గురువారం మల్దకల్ మండల శ్రీ హర్షిత స్కూల్ ప్రిన్సిపాల్ కె.రాజశేఖర్ తాటికుంట గ్రామానికి చేరుకొని మానవత హృదయంతో రెండు నెలలకు సరిపడే విధంగా 3 వేల రూపాయలతో సోనబియ్యం ప్యాకెట్, నిత్యావసర సరుకులను చిన్నారులకు అందజేశారు. మా వంతుగా మా పాఠశాలలో చిన్నారులకు ఉచిత విద్య,నూతన దుస్తులు,ఉచితంగా పుస్తకాలు,పై చదువుల నిమిత్తమై ఉచితంగా కోచింగ్ ఇస్తానని హామీ ఇచ్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.తిరుమలేష్,టీచర్ నరేష్,మల్దకల్ అంబేద్కర్ యూత్ ఆర్.బాబు,మేలిగిరి ప్రసంగి,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు నర్వ విద్యార్థిని

**నర్వ అక్టోబర్ 1(జనంసాక్షి):**



తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన 44వ జూనియర్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో మహబూబ్నగర్ జిల్లా బాలికల జట్టులో నర్వ మండలం కేంద్రానికి చెందిన చింత చెట్టు కృష్ణయ్య లక్ష్మి దంపతుల కూతురు సి.రాధమ్మ క్రిడలో అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన సి.రాధమ్మ నవంబర్ మొదటి వారంలో ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లో జరుగు జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటుందని తల్లితండ్రులు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రాధమ్మను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, మాజీ ఉపసర్పంచ్ చింత చెట్టు రాములు,కొత్తపల్లి అశోక్,కావలి కృష్ణ నర్వ, గ్రామప్రజలు అభినందించారు.

# కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**పేట శక్తి పీఠంలో ఘనంగా శ్రీ మహిషాసుర మర్దిని హెూమము**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం శక్తి పీఠంలో శ్రీ దేవి శరన్న వరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 10వ రోజు బుధవా రం శ్రీ మహి షాసుర మర్దిని దేవి హెూమ మును ఘనంగా నిర్వహిం చారు. పూజా కార్యక్రమంలో మాధురి ధరక్, హనుమాన్ ధరక్ దంపతులు, ప్రముఖ తెలుగు సీరియల్ నటి సిరి పాల్గొన్నారు. తదనంతరం అమ్మవారికి మహానివేదన సమర్పణచేసి , మహా మంగళ హారతి చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

**దేవీ నవరాత్రుల్లో అన్నదానం**



**చిలప్ చేడ్, అక్టోబర్ 1 (జనం సాక్షి):** మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో బుధవారం దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు మైసాసూర మదిని అవతారంలో దర్శనం ఇచ్చిన్నారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డి అమ్మవారి సన్నిధిలో గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.

**దుర్గామాతను దర్శించుకున్న ఎస్ఐ నవీన్**

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 01 :** మండలంలోని చుంచనకోట గ్రామంలో దుర్గామాత సేవా సమితి ఆధ్వ ర్యంలో నిర్వహించబడిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేర్యాల ఎస్సై నవీన్ హాజరయ్యారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 14 సంవత్సరాలుగా దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆధ్యాత్మికంగా సమాజానికి దిశా నిర్దేశం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత సేవా సమితి అధ్యక్షులు మన్నె రాజు,ఉపాధ్యక్షులు బోడిగం రాజేందర్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ఘనంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**

**- పూజలు నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**కల్వకుర్తి అక్టోబర్1(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. 10వ రోజు ఉత్సవాలలో భాగంగా.శ్రీ మహిషాసుర మర్ధిని దేవి రూపంగా కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజ



కార్యక్రమం నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ,శాలువ మెమెంటోతో సత్కరించారు. అనంతరం మండలంలోని లింగాసానిపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై గ్రామంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, అధ్యక్షులు గాంధె రవికుమార్, ప్రధాన కార్యదర్శి, గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పోలగిరి బాబు సంబు తరుణ్ వాస శేఖర్,ముత్యాలు, ప్రవీణ్, దుగ్గి వెంకటేష్,శ్రీధర్, వెంకటేష్,శ్రీనివాసులు, కాల్వ రమేష్,జూలూరి రమేష్, తిరుపతయ్య లింగసానిపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్,శేఖర్ రెడ్డి నాగరాజు,శ్రీనివాస్ చారి, వినోద్ రెడ్డి,సత్యం,బాలయ్య, గణేష్, రాజు గౌడ్, రాఘవేందర్, కుర్మయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా బంగారు మైసమ్మ తల్లి**



**జడ్చర్ల, అక్టోబర్ 1 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత శ్రీదేవి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా 10వ రోజు బుధవారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో భక్తులు గిరమోని పవన్ కుమార్ అనురాధ దంపతులు, సాయిప్రియ, దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి, గుండు చంద్రశేఖర్ నాగమణి, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక దంపతులు, యాదగిరి, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**మహిషాసుర మర్దిని దేవిగా వాసవి మాత అలంకరణ**

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 1(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సాయి బాలాజీ సిండికేట్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి భక్తులకు మహిషాసుర మర్దిని రూపంలో దర్శనమిచ్చారు. ఉత్సవ విగ్రహానికి దంపతులు అభిషేకాలు గణపతి సుబ్రహ్మణ్యం హెూమాలు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఆలయ



అర్చకులు నీరాజనం తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ, పెద్ద ఎత్తున ప్రజలు నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. అన్న ప్రసాద వితరణ చేపట్టారు.





ఖిల్లా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే తూడి

**ఖిల్లా ఘనపూర్ అక్టోబర్ 1 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో పాలు గ్రామలలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మొదట స్థానిక కుర్వ విధి శివాలయం అమ్మవారి ప్రతేక పూజలో పాల్గొన్నారు. అనంతరం వెంకటం పల్లి, పర్వతాపూర్, మామి డీ మడ, గ్రామాలలో అమ్మవారికి చేసే ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని భక్తులు,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నాని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట్రావు, విజయ్ కుమార్, మాజీ ఎం.పి.పి. క్యామ వెంకట య్య, సింగల్ విండో చెర్మన్ మురళీధర్ రెడ్డి,వైస్ చెర్మన్ క్యామ రాజు, గంజాయి రమేష్, రవి నాయక్,అప్పారెడ్డి పల్లి కృష్ణయ్య,ఆగారం ప్రకాష్, మునుగాల బాబు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యామ్ సుందర్ ,రాములు నాయక్, యాదయ్య,నారాయణ,జితేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**బనద యల్లమ్మ దేవాలయంలో దుర్గా హెూమం**

**క్రిష్ణ, అక్టోబర్ 1 (జనం సాక్షి):** మండలం కున్సీ శ్రీ బనద యల్లమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్బంగా ప్రధాన అర్చకులు శరణప్ప ఆధ్వర్యంలో గ్రామ అర్చకులు మహేష్ స్వామి చేతుల మీదుగా వినాయక పూజ కలస పూజ, పార్వతి పరమేశ్వర పంచామృత అభిషేకం, దుర్గా హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో 40 మంది దంపతులు పాల్గొనగా పూర్ణహుతి కార్యక్రమనికి పంచమ సిద్దలింగ మహాస్వామి నేరడ్గం, క్షిరాలింగ మహాస్వామి చేగుంట, హాజరయ్యారు. అదేవిదంగా అమ్మవారి నూతన శిలా మందిరం నిర్మాణానికి శిలా పూజ నిర్వహించి 18 స్తంబాలు క్రిష్ణ శిలా రాయితో భవ్య మందిర నిర్మాణం చేయుటకు ఆధ్యాత్మిక గురువులు సిద్దలింగ మహాస్వామి, క్షిరాలింగ మహాస్వామి సమక్షంలో మార్గదర్శి కన్సల్టేషన్ ఉడిపి వారికీ రూపాయలు 1కోటి 25 లక్షలకు ఒప్పందం చేసుకొని భయానాగ 11 లక్షలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ యొక్క మందిర నిర్మాణం 2 సంవత్సరాలల్లో పూర్తి చేయుటకు ఒప్పందం కుదిరింది.ఈ సందర్బంగా మాట్లాడిన స్వామీజీలు ఈ మందిర నిర్మాణం తో కున్సీ గ్రామం పునీతమై ఆధ్యాత్మిక శోభకు నాంది పలుకుతుందని ప్రతి ఒక్క భక్తులు పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రముఖులు, పెద్దలు అఖిల పక్షం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదానం**

**గట్టు, అక్టోబర్ 1 (జనం సాక్షి) :** గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో దేవి నవరాత్రులు,దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీ మహిషాసురమర్దినిదేవి అలంకరణలతో పూజలతో గ్రామ ప్రజలకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత, సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, స్త్రీలు, యువత ఇతరులు పాల్గొని తీర్థ, ప్రసాదాలు పురస్కరించుకొని భోజన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జమ్మి పంచండి జనంతో మమేకం అవ్వండి

## - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**వనపర్తి బ్యూరో అక్టోబర్ 1 జనంసాక్షి**
దసరా పండగ సందర్భంగా ప్రజలకు జమ్మి పంచి,వారితో మమేకం కావాలని, బి ఆర్ ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో పట్టణ బి.ఆర్.ఎస్ ముఖ్యనాయకుల సమావేశాన్ని పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టణ నాయకులు కీలక పాత్ర పోషించి, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దసరా పండుగ సందర్భంగా ప్రతి గడపకు వెళ్ళి జమ్మి ఇచ్చి ప్రజలతో మమేకమై నాటి కె.సి.ఆర్ సంక్షేమ పాలన నేటి విధ్వంస పాలన గూర్చి చర్చించాలని అన్నారు. పండగ తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం నాటి నుండి బకాయి పడ్డ రూపాయలను, బాకీ కార్డ్ ద్వారా వివరించాలని అన్నారు.కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తే నిలదీయాలని, బకాయిపడ్డ హామీలను ఇవ్వాలని, అప్పుడే ఓట్లు వేస్తామని నిలదీయాలని పిలుపు నిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తోంది అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్స్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన మాజీ మంత్రి**

వనపర్తి మండలం రాజపేట పెద్దతాండ చెందిన కత్రావత్. రూకాలమ్మ మోతిలాల్ కూతురు కె.మంజుల, మోహన్ కుమార్ ఎం.బి.బి. ఎస్ సీట్లు సాధించారు. అదేవిధంగా ఈశ్వరమ్మ లక్ష్మయ్య కుమారుడు భానుప్రకాష్‌కు లా సీటు సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో సన్మానించి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అద్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, నాయకులు ఎన్ రెడ్డి, మాధవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ధర్మ నాయక్, నారాయణ నాయక్, చిట్యాల రాము, కృష్ణ నాయక్, శంకర్ నాయక్, జయ రాములు నాయక్, గోపాల్ నాయక్, చందు నాయక్, అశోక్,మాన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**దుర్గామాతను దర్శించుకున్న మాజీ మంత్రి**

శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణములో పలు మండపాలలో వెలిసిన సరస్వతి అవతారములో ఉన్న దుర్గామాతలను నిర్వాహకుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనపర్తి పట్టణం 19వ వార్డు అమ్మవారిని దర్శించుకున్నరు. సభ్యులు సాదరంగా ఆహ్వానించి, నిరంజన్ రెడ్డి ఘనంగా సత్కరించారు. 33వ వార్డు వల్లబ్ నగర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత పదవ రోజున మహిషాసుర మర్దిని అమ్మవారిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నరు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో,కఠిన దీక్షలతో లోకకళ్యాణం కోసం



మహిళలు,భక్తులు దుర్గామాతను పూజించడం సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. మాజీ మంత్రి వెంట మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ దంపతులు వుంగులం అలేఖ్య తిరుమల్, గుణం ఖాదర్, సమద్, సూర్య వంశం గిరి, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, గాలిగల్ల క్రాంతి, గోర్ల ప్రేమ్, ఆరిఫ్,రఘు, బిచుపల్లి సాగర్,పేట తిరుపతయ్య,రవి ,కన్నయ్య, ఖాదర్,కార్తీక్ ,కిషోర్ ,సురేష్ ,కురుమూర్తి దినేష్ మహేష్ కళ్యాణ్ సాయి భాను ప్రకాష్ మౌలాలి అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హిందువులంతా సంఘటితం కావాలి : ఆర్‌ఎస్‌ఎస్

**రాజాపూర్, అక్టోబర్ 1(జనంసాక్షి) :** రంగారెడ్డిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవ సమావేశంలో ముఖ్య వక్త రత్న శేఖర్ మాట్లాడుతూ విజయ దశమి విశిష్టతను వివరించారు. పరమ పూజనీయ డా. కేశవరావు బలేరాం హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘాన్ని 1925లో విజయదశమి పర్యదినాన స్థాపించారు. సమరసతతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమైన సంఘం, రాబోయే విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న శుభ తరుణంలో హిందువులంతా సంఘటితం కావాలని సూచించారు.

## చర్లకోల లక్ష్మమ్మకు అశ్రునివాళి



**ఉర్కొండ అక్టోబర్ 1, (జనం సాక్షి)**
మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. బుధవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో వారి ఆత్మకు శాంతి కలగాలని ఊర్కొండ స్టేజి దగ్గర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ప్రజప్రతినిధులు ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ



**మహబూబ్ నగర్ టౌన్ అక్టోబర్ 01(జనం సాక్షి) :** మహబూబ్ నగర్ పట్టణంలోని సగర కాలనీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆనం ద్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై... బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. బతుకమ్మ సంబురాలలో భాగంగా... తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి .. బతుకమ్మ ఆటపాటలతో మహిళలు, చిన్నారులు చప్పట్లు కొడుతూ సందడి చేశారు. అనంతరం కాలనీవాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి... స్థానికుల తో కలిసి భోజనం చేశారు ఆనంద్ గౌడ్.

**కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ సంబరాలు**

**తూప్రాన్ అక్టోబర్ 1 (జనం సాక్షి):** తూప్రాన్ మనోహరాబాద్ మండలాలలో ఘనంగా కనుల పండుగ భక్తి శ్రద్ధలతో సద్దుల బతుకమ్మ సంబరాలు జరిగాయి. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసి



పూజించారు. అనంతర మహంకాళి దేవాలయం వద్ద ఆడారు. ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు అన్ని వర్గాల ప్రజలు తిలకించారు. అన్ని పార్టీలకు చెందిన నాయకులు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.





**బతుకమ్మ పోటీల విజేతలకు బహుమతులు**

**సంగారెడ్డి, అక్టోబర్ 1(జనం సాక్షి)**
మండల కేంద్రమైన మునిపల్లిలో సద్దుల బతుకమ్మ సంబరాలు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ప్రధాన కూడలి వద్ద పెద్ద పెద్ద బతకమ్మలను చూడముచ్చటగా ఆటపాటలతో అలరించారు. రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి, రేగోటి నరేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు మాజీ ఎంపీటీసీ విజయ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రేగోటి నాగమణి, మానస రేగోటి, నరేష్, బంధం సిద్దన్న, బి మహేందర్, సంగారెడ్డి ఆడపడుచులు పాల్గొన్నారు.



## ఫుట్బాల్ విజేతలను అభినందించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో అక్టోబర్1జనంసాక్షి**

ఈనెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు, మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగిన ఫుట్బాల్ కంప్యూటర్‌లో వనపర్తి జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, తిరుమల హిల్స్‌లోని తన నివాసం వద్ద క్రీడాకారులను అభినందించి శాలువాలతో సన్మానించారు.

**గ్రూప్-2 అభ్యర్థిని సన్మానించిన ఎమ్మెల్యే**



వనపర్తి పట్టణం పీర్లగుంటకు చెందిన నవీన్ కుమార్ గ్రూప్-2 పరీక్షల్లో 627 వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి తిరుమల హిల్స్‌లోని తన నివాసంలో నవీన్ కుమార్ ను సన్మానించి అభినందించారు. నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు లైంగిక వేధింపులు

**- వ్యక్తిపై కేసు నమోదు**

**రేవల్లి, అక్టోబర్ 01 (జనంసాక్షి)**

రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామానికి చెందిన సకీన ఫాతిమా భర్త మహమ్మద్ షఫీ తన భర్తకు అదే గ్రామానికి చెందిన సయ్యద్ అఫ్రోజ్ తండ్రి సాజిద్ వెంటపడుతూ, మెసేజ్ చేస్తూ వేధిస్తున్నాడని, తన భర్తను కూడా ఫోన్ చేసి బెదిరిస్తున్నాడని ఫాతిమా బుధవారం రేవల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

## గోపాల్ పేట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 విజేత ఎర్రగట్టు తండా వారియర్స్

**రేవల్లి, అక్టోబర్ 01 (జనంసాక్షి) :** గోపాల్ పేట మండల కేంద్రంలో గత వారం రోజుల నుండి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో పది జట్లు పాల్గొన్నాయి. మొదటి విజేతగా ఎర్రగడ్డ తండా వారియర్స్ జట్టు విజయం సాధించింది. రెండో విజేతగా ఎర్రగట్టు తండా జట్టు నిలిచింది. బెస్ట్ బ్యాట్మెన్ గా రాజేందర్, బెస్ట్ బౌలర్ గా లాలునాయక్ అవార్డు అందుకున్నారు. క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించి మొదటి బహుమతి గోపాల్ పేట్ మాజీ వార్డ్ నెంబర్లు 20,000 రూపాయలు నగదు, రెండో బహుమతి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లెద్దుల బాలరాజు 10,000 రూపాయలు అంద జేశారు.



# స్థానిక ఎన్నికల్లో సిపిఎం పోటీకి సిద్ధం

**సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్**



**అచ్చంపేట అక్టోబర్ 1 జనం సాక్షి:** పట్టణంలో సిఐటియు కార్యాలయంలో సిపిఎం పార్టీ జిల్లా జిల్లా కమిటీ కమిటీ సభ్యుల మరియు మండల కార్యదర్శిల సమావేశం దేశనాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న ఎంపీటీసీ జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు.అధిక వర్షాలు భారీ వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని పరనస పరిహారం ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధ%శీ% పర్వతాలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, బి ఆంజనేయులు, శ్రీ ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు మల్లయ్య, ఎం శంకర్ నాయక్, పరశురాములు, చింతల నాగరాజు, బాలస్వామి, శివ వర్మ, వర్ధన్ సైదులు, మల్లేష్, తరసింగ్, మధు, రవి, శ్రీనివాస్, దశరథం, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో అన్ని చోట్ల పోటీకి బీజేపీ సై



**– మండల బిజెపి అధ్యక్షుడు చలమోని కృష్ణ**

**చారకొండ, అక్టోబర్ 1 (జనం సాక్షి)**

మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగే అన్ని ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచి, స్థానాలకు బీజేపీ సిద్ధంగా ఉందని మండల బీజేపీ అధ్యక్షుడు చెల మోని కృష్ణ తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చంద్ర రావు ఆదేశాల మేరకు చారకొండ మండల కేంద్రం లో ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్, వార్డ్ మెంబర్ స్థానాల ఎన్నికలలో బీజేపీ పోటీకి సిద్ధంగా ఉందని తెలిపారు. బీజేపీ పైనే ప్రజల అభివృద్ధి ఆకాంక్షలు ఉన్నాయని తెలిపారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి బీజేపీ చేసిన అభివృద్ధి పనులను చేరవేసీ బీజేపీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకుంటా మని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు పార్టీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శులు హరిబాబు, వేణు శర్మ, మండల ఉపాధ్యక్షులు కామోజీ శ్రీకాంత్, శంకర్, మహేష్ రెడ్డి .ఎదిరే రవీందర్, రవి, అభ్యర్థులు ప్రజలకు అండగా ఉంటారని, బడుగు బలహీన వర్గ పేద మధ్య తరగతి ప్రజలకు సేవ చేయడమే బిజెపి పార్టీ లక్ష్యమని మని ఆయన తెలిపారు. ప్రధాన కార్యదర్శులు హరిబాబు, వేణు శర్మ, మండల ఉపాధ్యక్షులు కారెడ్డి, పెద్దిరాజు ,నరేష్, పూల్ సింగ్, మల్లేష్, రాములు,సైదులు, రఘు, మహేందర్, జంగయ్య పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తం : ఎస్సై



**వీపనగండ్ల అక్టోబర్ 02 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో ఎస్సై కే. రాణి ఆధ్వర్యంలో సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కే.రాణి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల రైతులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మీ చరవానికి ఎవరైనా ఫోన్ చేసి మీ అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని మీ చరవాణికి ఓటిపి చెప్పండి అని అడుగుతే ఎవరు ఓటీపీ చెప్పవద్దని సలహా ఇచ్చారు.

అదేవిధంగా బ్యాంకులో ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన చరవాణి ద్వారా కల్పిస్తున్నారని ఆర్బిఐ సలహాలు సూచనలు తప్పకుండా పాటించాలని అన్నారు. అత్యాశకు పోకూడదని సైబర్ మోసర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పురాతనమైన బావి, పునరుద్ధరణ



**గట్టు,అక్టోబర్ 1 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం గట్టు గ్రామంలో శ్రీ మాతా అంబా భవాని దేవాలయంకు సంబంధించిన పురాతనమైన బావి దేవాలయ పక్క భాగంలో ఉంది. ఈ బావి గత ఇరవై సంవత్సరాల కిందట ఈ బావి నందు అమ్మవారికి పూజ చేయుటకు ఈ బావి నుంచి నీరు తీసుకుని వెళ్లి పూజారులు పూజ చేసేవారు. ఈ బావిలో వినాయక చవితి సందర్భంగా వినాయకుల నిమజ్జనం కూడా జరిగేవి. అప్పటినుంచి ఈ బావి నుండి పూడిక పేరుకుపోయివాడుక లోకి రాకుండా పోయింది.ఈ విధంగా పూర్తిగా చెత్త చెదారం వీటన్నిటితో పూర్తి స్థాయిలో పూడిక ఏర్పడి వినియోగంలోకి రాకుండా ఏర్పడినది. గత నెల నుండి ఈ బావిలో ఉడికతీత ప్రారంభం చేయడం వల్ల ఈరోజుతో బావి పూడిక పూర్తయినది. ఈ విధంగా పూర్తి కావడానికి గట్టు మండల ఎస్ ఎస్ కే సమాజ్ యూత్ ఆధ్వర్యంలో ఈ పురాతన (బావికి) కోనేరుకు నూతన కళా తీసుకురావడం జరిగింది. ఈ అమ్మవారి బావి యొక్క పూడిక తీతకు క్రేన్ ను గట్టు మండలం పెంచికలపాడు కు చెందిన మహేష్ సహాయకులుగా నిలిచారు. కార్యక్ర మంలో ఎస్ఎస్కె సమాజ్ యూత్‌అధ్యక్షులు మల్లికార్జున్ రఘు, మల్లికార్జున లక్ష్మణ్, మల్లంపల్లి శేఖర్, మల్లంపల్లి చందు, కొరిపాడు వినోద్ కుమార్, నడిమింటి రాము, మల్లంపల్లి సురేష్ మల్లంపల్లి అంబ దాస్ శివుడు సూపర్ పటేల్ వినోద్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసురమర్ధిని దేవిగా అమ్మవారు



**రాజాపూర్, అక్టోబర్ 1(జనంసాక్షి) :** రంగారెడ్డి గూడ గ్రామంలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో దుర్గమాత మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, శరన్నవరాత్రి ఉత్సవాల్లో మహిళలు నిత్యం ప్రత్యేక అలంకరణలు చేసి దుర్గమాత పూజలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. నిత్యన్నదానం, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలచాయి. పూజా కార్యక్రమంలో జనంపల్లి శశికళా రెడ్డి, కృష్ణకుమారి, స్వరూప, పరిగి ఉమాదేవి, అంబిక, శ్రావాణి,లావణ్య, సునిత, జయమ్మ, రేణుక, మౌనిక, శివప్రసాద్, లక్ష్మి నారాయణ, సంజీవ్, రవి కుమార్, రాఘవేందర్ రెడ్డి, శివ కుమార్, రమేష్, సత్యం, మల్లయ్య , యువకులు, మహిళాలు పాల్గొన్నారు.

**శ్రీ మహిషాసుర మర్ధిని అలంకారంలో వాసవి మాత**



**మల్దకల్ అక్టోబర్ 1(జనంసాక్షి) :** దసరా నవరాత్రి ఉత్సవాలు మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధినిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్,రవి,చైతన్య, ప్రద్యుమ్నులు విశేష పూజలు, అభిషేకాలు,హెూమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. పూజా దాతలు రమేష్,అజయ్ పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మండలఅధ్యక్షులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు,వ్యవస్థాపకులు మనసాని నాగరాజు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భగవంతుని నామస్మరణమే ముక్తికి మార్గం**



**నారాయణపేట అక్టోబర్ 01(జనం సాక్షి):** భగవంతుని నామస్మరణ యే ముక్తికి మార్గమని ప్రతిఒక్కరు భగవంతుని సేవలో తరించి సన్మార్గంలో నడుచుకోవాలని దైవం దృష్టిలో అందరు సమానులేనని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ అన్నారు. అంతకు ముందు శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా బ్రహ్మణ్ వాడి చౌడేశ్వరి అమ్మరి దేవాలయంలో బట్టడ్ కుటుంబ సభ్యులుఅమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బబీత సాకేత్ బట్టడ్ తదితరులు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**

**- అన్నదాత మాజీ ఎంపీపీ, సర్పంచ్ గుండె నిర్మల,విజేందర్ గౌడ్ దంపతులు**





**చారకొండ అక్టోబర్ 1 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. దుర్గా దేవి వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుండగా స్కూల్ గ్రౌండ్ లో నెలకొల్పిన అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు కుంకుమ అర్చనలు నిర్వహించడం జరిగింది. మాజీ ఎంపీపీ, సర్పంచ్ గుండె గుండె విజేందర్ గౌడ్ నిర్మల, దంపతులు రంగారెడ్డి జిల్లాకు చెందిన సీఐ రాజశేఖర్ విజయ దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ నిర్వహించి అమ్మవారికి జీరా రైస్, పులిరా, లడ్డు, స్వీట్ రైస్, నైవేద్యాన్ని అందించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి పెద్ద మంగళహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని బతకమ్మలాడారు. గ్రామ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**గణేష్ నగర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**



**నారాయణపేట అక్టోబర్ 1(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్(మెట్రో ఫంక్షన్ హాల్ వెనుకాల) బుధవారం దేవి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం ముందు మహిళా సంఘాల సభ్యులు డి.మంజుల మల్లేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారు మహిషాసుర మర్ధిని రూపంలో దర్శనమిచ్చారు.

**శ్రీ మహిషాసురమర్ధిని దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు**



**మల్దకల్ అక్టోబర్ 01 (జనంసాక్షి)** దసరా నవరాత్రి ఉత్సవాలు మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్ధినిగా అలంకరించి ఆలయ అర్చకులు శ్రావణ్ విశేష పూజలు,అభిషేకాలు, నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు దామ నరేష్,పద్మశాలి కులభాంధవులు,మహిళలు,పిల్లలు భక్తులు పాల్గొన్నారు.

**కూచారంలో బతుకమ్మ సంబరాలు**

**తూప్రాన్ (జనం సాక్షి): మనోహరాబాద్ మండలం పోచారం గ్రామంలో బతుకమ్మ సంబరాలు**



# ఆట పాటలతో సద్దుల బతుకమ్మ వేడుకలు






**చిన్నశంకరంపేట అక్టోబర్01(జనం సాక్షి)**
బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గవ్వలపల్లి అగ్రహారం తదితర గ్రామాలలో ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో పండుగ మూస్తుందని మహిళలు పేర్కొన్నారు. బుధవారం గజ గట్లపల్లి గవ్వలపల్లి, అగ్రహారం, గవలపల్లి చౌరస్తా దేవాలయాల వద్ద బతుకమ్మలను ఉంచి రామ రామ ఉయ్యాలో అంటూ పాడుతూ బతుకమ్మలు ఆడారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు.

**తీరొక్క పూలు.. ఆట పాటలతో**

**పాపన్నపేట, అక్టోబర్ 1 (జనంసాక్షి) :** కొత్తపల్లి గ్రామంలో బుధవారం సద్దుల బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించారు. తీరొక్క పూలతో వివిధ రూపాల్లో బతుకమ్మలను తీర్చిదిద్ది వాటిని ప్రధాన కూడళ్లలో పేర్చి మహిళలు,యువతులు ఆడిపాడారు. ప్రత్యేక పూజలు చేసి, సమీప నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు.

**టేకుర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుక**

**న్యాల్ కల్, అక్టోబర్ 1, (జనం సాక్షి) :** మండలంలోని టేకూర్ గ్రామంలో మహిళలు బతుకమ్మ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయ ఆవరణలో మహిళలు బతుకమ్మలను ఆవరణ వద్ద ఉంచి ఆట పాటలతో సందడి చేశారు. స్థానిక మహిళలతో పాటు నగరాలు, పట్టణాల్లో నివాసముండే మహిళలు సొంతింటికి చేరుకొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలకు పూజలు నిర్వహించి సమీపంలోని చిన్నపాటి చెరువులో వదిలి చేశారు.



# స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలి




**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 1 (జనం సాక్షి)**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశం హాలు నందు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,స్టాటిక్ సర్విలేయన్స్ బృందాలతో సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ,గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల ప్రకటన వెలువడిన నాటి నుండి కౌటింగ్ ముగిసే వరకు ఎలాంటి అక్రమ చర్యలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్‌లు,స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ మొత్తం 13 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24/7 పర్యవేక్షణతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన,అక్రమంగా డబ్బు,మద్యం సరఫరా,ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం వంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు.ఎక్కడైనా సమస్యాత్మక ప్రదేశాలలో ప్రత్యేకమైన ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు సకాలంలో చేరుకోలేని పక్షంలో కంట్రోల్ రూం కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని నలు మూలల చెక్ పోస్ట ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో నాలుగు చెక్‌పోస్టుల వద్ద 12 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను,మూడు షిఫ్టులలో చురుకుగా విధులు నిర్వర్తించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎక్కడైనా వాహనాల్లో రూ.50,000 లేదా కొత్త వస్తువులు, రూ.10,000 కంటే పైగా విలువైన బహుమతులు ఎక్కువగా రవాణా అవుతున్నట్లు కనిపిస్తే,స్పష్టమైన ఆధారాలు లేకుండా సందేహాస్పదంగా ఉంటే వెంటనే వాటిని సీజ్ చేయాలని,స్వాధీనం చేసుకున్న వస్తువులను పూర్తిగా వీడియో కవర్‌తో సీజ్ చేయాలని ఆదేశించారు.ప్రతి సీజ్‌కు అనుబంధము – బి ప్రకారంగా రసీదు ఇవ్వాలన్నారు. స్వాధీనం చేసిన వస్తువులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో భద్రపరచాలని అన్నారు. తనిఖీలు మర్యాదపూర్వకంగా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలన్నారు. ఎఫ్‌ఎస్‌టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తనిఖీల వివరాలను ఎప్పటికప్పుడు రిపోర్టు చేయడం అత్యంత అవసరమన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు,అభ్యర్థులు చేసే ప్రతీ ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం, లేదా ప్రలోభాలకు గురిచేయడం లాంటి ఏ కార్యక్రమం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డిఎస్పీ మొగులయ్య, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్విలేయన్స్ బృందాలు పాల్గొన్నారు.



**స్థానిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి**

**- ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య**

**ఉర్కొండ అక్టోబర్ 1, (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగిందిని ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు. బుధ వారం రోజు మండల కేంద్రంలోని రైతు వేదికలలో గ్రామ పంచాయతీ సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రిసైడింగ్ అదికారులకు, అసిస్టెంట్ ప్రెసిడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. పిఓటి శోభన్ బాబు, శ్రీనివాసులు, ఎమ్మార్వో యూసుఫ్ అలీ, ఎస్సై కృష్ణదేవ్,ఎంపీ ఓ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ**

**చారకొండ,అక్టోబర్01(జనంసాక్షి) :** మండల కేంద్రంలో రైతు వేదిక భవనంలో బుధవారం తాసిల్దార్ సునీత, ఎంపీడీవో శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలు సజావుగా విజయవంతంగా జరిగే విధంగా ప్రతి ఒక్క అధికారి సహకరించాలని వారు కోరారు.



**ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలపై శిక్షణ**
**మాగనూరు అక్టోబర్1 (జనం సాక్షి)**

మండల ప్రజ పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మాగనూరు మండ లంలోని ఎంపిక చేయబడిన ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు, ఎంపీడీవో శ్రీనివాస్, ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. మాస్టర్ ట్రైనర్లుగా రామ్ మోహన్, బాబుల్ రెడ్డిలు వ్యవహరించారు. రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు నిర్వర్తిం చవలసిన బాధ్యతలు, ఎన్నికల నియమావళి, అలాగే ఎన్నికల ప్రక్రియను సక్రమంగా నిర్వహించే విధానాలపై విపులంగా శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంఈఓ మురళీధర్ రెడ్డి ఉన్నారు.

## నవ సమాజ నిర్మాణంలో..

# విశ్వగురువుగా భారత్

**ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారతీయ ప్రముఖ సోమయాజులు - న్యాల్ కల్‌లో ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుక**

**న్యాల్ కల్, అక్టోబర్ 01, (జనం సాక్షి) :**

నవ సమాజ నిర్మాణంలో భారత్ విశ్వగురువుగా విరాజిల్లుతోందని, సాంకేతిక పరిజ్ఞానంతో శరవేగంగా దూసుకు పోతుందని, ప్రపంచ దేశాలకు భారత్ మార్గదర్శిగా నిలుస్తోందని, ధర్మం,శక్తితోనే ఏదైనా సాధించవచ్చుని.. ఆర్‌ఎస్‌ఎస్ వనవాసి కళ్యాణ్ పరిషత్, అఖిల భారతీయ ప్రముఖ్ "సోమయాజులు" స్పష్టం చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ వక్తగా హాజరై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమానికి శ్రీ ఆదిలక్ష్మి మాత ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్, శ్రీ న్యామతాబాద్ మహారాజ్, జిల్లా ప్రచారక్ సర్దార్ ఆలావత్ సింగ్, ముఖ్య అతిథి రామచంద్రరావు పవర్ లు హాజరయ్యారు. గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో.."సోమయాజులు మార్గదర్శనం చేస్తూ'.. దేశ నిర్మాణం, హిందూ ధర్మరక్షణ కోసం,1925, విజయదశమి పర్వదినాన మహారాష్ట్రలోని నాగపూర్ లో 13 గురు స్వయం సేవకులతో డాక్టర్ కేశవరావు బలిరామ్ హెగ్డే వార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రారంభించారన్నారు. ప్రస్తుత తరుణంలో ప్రతి గ్రామంలో యువకులతో ఆర్‌ఎస్‌ఎస్ శాఖలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ అని కొనియాడారు. మహాభారతంలో శ్రీకృష్ణుడు, రామాయణంలో హనుమంతుడు ధర్మం వైపు నిలబడి విజయం సాధించారు. అలాగే హిందూ ధర్మరక్షణ, దేశరక్షణ కోసం ధర్మం వైపు.. ప్రతి కార్యకర్త నిలబడాలని మార్గదర్శనం చేశారు. ప్రపంచంలో ఎక్కడ నివాసమున్న మోక్షదాయక ప్రదేశం భారత్ అని, దేవి, దేవతలు, ఋషులు నడయాడిన ప్రదేశమని, సంఘటిత శక్తితోనే అధర్మాన్ని నాశనం చేయవచ్చుని, ప్రతి సంఘ కార్యకర్త, యువత.. "మేకలా" కాకుండా.."సింహంలా".. గర్జించాలన్నారు. ప్రపంచంలోనే భారత్ సంపన్న దేశమని.. సంపదను దోచుకునేందుకు విదేశీ మూకలు పలుమార్లు దాడులు చేశారని, ప్రస్తుతం కొన్ని దేశాలు మతాన్ని అడ్డుపెట్టుకొని దాడులు చేస్తున్నారని, హిందూ సమాజం మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



**అట్టహాసంగా శోభయాత్ర :** రాయికోడ్ ఖండ్ విభాగంలో భాగంగా న్యాల్ కల్ లో వందల సంఖ్యలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు భారీగా శోభయాత్రను నిర్వహించారు. ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ నుండి మొదలుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ హనుమాన్ మందిరం, ఆర్టీసీ బస్టాండ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రధాన కూడలి, బీసీ కాలనీ, మాణిక్ నగర్ కాలనీ, తదితర ప్రధాన మార్గాల ద్వారా శోభాయాత్ర నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో సంఘ సేవకులు నరసింహారెడ్డి, అశోక్ కుమార్, శ్రీశైలం, లక్ష్మణ్, సతీష్ కుమార్, శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా ఆయుధ పూజ



పూజా కార్యక్రమనీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ నరసింహ మాట్లాడుతూ విజయదశమి పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు ముందుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారన్నారు. చెడును పారద్రో లెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండగను జరుపుకోవాలని తమ అనుకున్న పనులు విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఆర్ ఎస్సై లు శ్వేత, శిరీష, కృష్ణ చైతన్య, లు, అర్ముడు



రిజర్వు పోలీసులు మొదలగు వారు పాల్గొన్నారు.

**భవానీ మందిర్ ఘనంగా ఆయుధ పూజ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రం దూల్ పేట అంబా భవానీ మందిరంలో దేవీ నవరాత్రి వేడుకలలో భాగంగా బుధవారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ వేడుకల్లో ఉత్సవ సమితి అధ్యక్షుడు భీంచందర్ గౌడ్,కార్యదర్శి మిర్చి వెంకటయ్య,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,సభ్యులు రఘువీర్ యాదవ్,శివకుమార్, ఆషప్ప,నిర్వాహకులు పాల్గొన్నారు.

# వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేత



**అల్లాదుర్గం అక్టోబర్ 1 (జనంసాక్షి)**

గ్రామంలోని క్రీడాకారులకు తన వంతు సహకారం అందించడానికి తాను ఎప్పుడూ కృషి చేస్తానని పోలీస్ శాఖలో విధులు నిర్వ హిస్తున్న బహిరన్ దిబ్బ గ్రామానికి చెందిన బోయిని జనార్ధన్ అన్నారు. యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదక ద్రవ్యాల ను అలవాటు చేసుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని యువత మంచిమార్గంలో నడ వాలని ఆయన విద్యార్థులకు క్రీడాకారులకు తెలియ జేశారు. విజయ దశమి పండుగను పురస్కరించుకుని అల్లాదుర్గం మండలంలోని బహిరన్ దిబ్బలో బుధవారం నిర్వహించిన ఒకరోజు వాలీబాల్ టోర్నమెంట్‌ను నాయ కులు చేన్నప్ప ,గ్రామపెద్దలు మృత్యుంజయ ప్రారంభించారు. వట్ పల్లి ,నారాయణఖేడ్ , రేగొడు , అల్లాదుర్గం మండలాల వాలీబాల్ క్రీడా కారుల జట్లు టోర్నమెంట్ లో పాల్గొన్నారు ఈ క్రీడలో బహిరన్ దిబ్బ రెండు వాలీబాల్ క్రీడాకారుల జట్లు పైనల్ కు చేరుకున్నాయి . ఫైనల్లో గ్రామానికి చెందిన ఇరు జట్ల



మధ్య ఉత్కంఠగా కొనసాగిన ఆటలో సంగమేశ్వర టీం విజయం సాధించి ప్రథమ బహుమతి సాధించారు. అనంతరం విజేతలకు గ్రామ పెద్దల సమక్షంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లా డుతూ. క్రీడలు దేహదారుఢ్యంతో పాటు క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ,మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో. దోహద పడతాయని ,క్రీడలు ఆడటం వల్ల స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుంద న్నారు. క్రీడలతో పాటు యువకులు చదువులో రాణించాలని వారు ఆకాక్షించారు. క్రీడాకారులకు మంచి ప్రోత్సాహాన్ని అందిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్‌ను, మండల క్రీడాశ్రీ అల్లాదుర్గం నర్సింలు ను,మస్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి జిల్లా స్థాయి క్రీడలో విజయం సాధించిన విద్యార్థి పాంపాటి అబిలాశ్‌ను గ్రామ క్రీడాకారులు శాలువాలతో సన్మానించారు. నాయకులు ప్రభు ,వీరప్ప, నర్సప్ప, మల్లయ్య, శంకర్,బస్వరాజ్.తదితర గ్రామస్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా చికెన్, మటన్ షాపులు తెరవొద్దు

**- చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్**

**చేర్యాల(జనంసాక్షి)అక్టోబర్ 01:** చేర్యాల పట్టణ కేంద్రంలో చికెన్,మటన్, చేపల మటన్ షాపు యజమానులకు గురువారం నేడు గాంధీ జయంతి (అంతర్జాతీయ అహింస దినోత్సవం) సందర్భంగా పట్టణంలో ఎలాంటి జీవహింస చేయరాదని, షాపులు అన్ని మూసివేయలని చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్ ఆదేశించారు. ఇట్టి విషయాన్ని ఎవరు అతిక్రమించినా మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని పత్రికా ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

సహకరించాలన్నారు, జిల్లాలో జడ్.పి.టి.సి, ఎం.పి.ట ి.సి, రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటినీ,ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యయ పరిమితి ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతి నిధులకు కలెక్టర్‌కు వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్‌టిలను నియమిం చినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి. ఈ.ఓ, వెంకటరెడ్డి, డి.పి.ఓ పార్థ సారథి,ఆర్.డి.ఓ నవీన్,రాజకీయ పార్టీల ప్రతినిధుల, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి

**- కలెక్టర్‌కు ఉత్సవ సమితి వినతి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో దేవి నవరాత్రి వేడుకల అనంతరం చేసే దుర్గా మాత నిమజ్జానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనుకు బుధవారం ఉత్సవ సమితి సభ్యులు కలిసి విన్నవించారు. నిమజ్జనం కోసం కొండారెడ్డి చెరువు వద్ద ఈ నెల 2,3,4తేదీల్లో క్రేన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే పట్టణంలో జరిగే నిమజ్జన శోభాయాత్రకు అనుకూలంగా రోడ్ల మరమ్మతు పనులు చేపట్టాలని విన్నవించారు. అందుకు అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు భీంచందర్ గౌడ్, కార్యదర్శి మిర్చి వెంకటయ్య, సభ్యులు రఘువీర్ యాదవ్,నందు నామాజీ,శివకుమార్,టి.ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే విజయుడు

**- స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి**

**మానవపాడు, అక్టోబర్ 1 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని.. ఎర్రవల్లి మండల పరిధిలోని.. షేకుపల్లి గ్రామంలోని ఇటిక్యాల మాజీ ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం జరిగినది. అందరితో బతుకమ్మ పాటలో ఆడుతూ పాడుతూ అందరిని ఆకర్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ షేక్ పల్లి రవీందర్ రెడ్డి, అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ కిషోర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

